# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 287 | హైదరాబాద్ | బుధవారం | 08- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


### కేబినేట్ అనుమతులు లేకుండా

## భారీగా నగదు బదిలీ

- ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎలా చేశారు
- విదేశీ సంస్థకు నేరుగా నగదు తరలింపుపై హైకోర్టు విస్మయం
- ఈ లావాదేవీలపై లోతుగా విచరణ జరగాల్సిందే
- క్వాష్ పిటిషన్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- గ్రీన్‌కో సంస్థలపై ఎసిబి దాడులతో కూపీ లాగే యత్నాలు




**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. హైకోర్టు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన వెంటనే, ఏసీబీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రీన్‌కో సంస్థ , దాని అనుబంధ సంస్థల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, మచిలీపట్నం కార్యాలయాల్లో సోదాలు సాగాయి. నిందితుల ఇళ్లపై సోదాలు చేపట్టేందుకు కోర్టు నుండి సెర్చ్ వారెంట్‌ను కూడా పొందింది. అయితే.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ సంచలన అంశాలు ప్రస్తావించారు. హెచ్ఎండిఎ పరిధికి మించి డబ్బు బదిలీ జరిగిందని హైకోర్టు వెల్లడించింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈ-రేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని మిగతా 2లో..

# దేశంలో అత్యంత

# రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

- అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు.మిగతా 2లో..

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

- తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం
- హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,జనవరి 7ప్రజాక్షేత్రం:**

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ మిగతా 2లో...

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు



- 65 ఐ.టి, రెండు పీఆర్‌ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి 7ప్రజాక్షేత్రం:**

తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్‌ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి మిగతా 2లో...

## ఢిల్లీ ఎన్నికలకు

# మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్




**న్యూఢిల్లీ, జనవరి 7 ప్రజాక్షేత్రం:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటిం చింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల మిగతా 2లో..

## ప్రియాంకగాంధీపై

## బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

- పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
- ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
- రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు

2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ మెయి రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పలను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ




**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మిగతా 2లో..

## 95కి చేరిన

# భూకంప మృతులు

- భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు



**న్యూఢిల్లీ,జనవరి 7ప్రజాక్షేత్రం:**

నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

మెదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు.

కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం.

ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

మెదటిపేజీ తరువాయి

పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థి తులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసు లను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాల యంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. దాడిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

మెదటిపేజీ తరువాయి

నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్టు గురు కుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటె క్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూ టర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

## 95కు చేరిన భూకంప మృతులు

మెదటిపేజీ తరువాయి

చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

## పడి లేస్తేనే విజయం సాధ్యం

**- పాలిటెక్ ఫెస్ట్‌లో మంత్రి లోకేశ్**

విజయవాడ,జనవరి7(ప్రజాక్షేత్రం: టెక్ ఫెస్ట్ ఇక్కడితో ఆగకూడదు.. జీవితంలో ఏదైనా సాధించడానికి ఎన్ని సార్లు పడినా లేచి నిలబడాలని మంత్రి నారా లోకేష్ తెలిపారు. క్రికెట్, కారు, బిర్యానీ తనకు నచ్చేవని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహంతో అద్భుతమైన ఐడియాలు ఇవాళ ఈ ఫెస్ట్‌లో చూశానన్నారు. గ్రామాల్లో కూడా అద్భుతమైన సాంకేతికత ఉందని చెప్పారు. మేడ్ ఇన్ ఇండియా అని ప్రధాని చెప్పిన మాట చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. లబ్బీపేటలోని ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్ 2024-25 కార్య క్రమంలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన 24 స్టాల్స్‌ను లోకేష్ సందర్శించారు. ప్రతి స్టాల్ దగ్గర ప్రాజె క్టు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం.. విద్యార్థుల పరిజ్ఞానం అడిగి తెలుసుకుంటూనే వారికి సూచనలిచ్చారు. స్టాల్స్ పెట్టిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

మెదటిపేజీ తరువాయి

అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతా లోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు.

ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశా మని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరా రని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్ష పూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పు లు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వ కుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టా ల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అర వింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తా యన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాం తి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవే ట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గ మవు తాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చ ల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలు గులోకి వస్తుందన్నారు.

ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉంద ని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడు దల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయ డానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిష న్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసు కుంటు న్నదన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచా రణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగు తుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేదా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

## కేబినేట్ అనుమతులు లేకుండా భారీగా నగదు బదిలీ

మెదటిపేజీ తరువాయి

హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ-రేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది.ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ ఖాతాలోని డబ్బును నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చి ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని అభియోగాలున్నాయి. ఆరోపణల మేరకు ఏసీబీ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్ హెచ్ఎండీఏ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులకు మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యుడిగా ఉండాలి. ఉత్తమ పరిపాలన అందించే బాధ్యత మంత్రులపైనే ఉంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. కాగా.. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం వేగంగా పరిణామాలు మారిపోయాయి. హైకోర్టు తీర్పుపై ఓవైపు బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది.

ఈ క్రమంలో ఈడీ విచారణకు కేటీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. అటు హైకోర్టు తీర్పు తర్వాత ఏసీబీ అధికారులు సమావేశమయ్యారు. తీర్పు నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధికారులు చర్చించారు. సర్చ్ వారెంట్ కోసం కోర్టు నుంచి ఏసీబీ అనుమతి పొందింది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై సోదాలకు కోర్టు సర్చ్ వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ఇంటికి ఏసీబీ అధికారులు చేరుకోనున్నారు.

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

మెదటిపేజీ తరువాయి

సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిం చ నున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడు తూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడా ది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి7(ప్రజాక్షేత్రం: బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రికులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు.తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనంతరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ పోలీసులు అప్రమత్తమై బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో, గాంధీభవన్ వైపుగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో, బీజేపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేస్తుండగా, పోలీసులు వారిని నియంత్రించేందుకు లాఠీచార్జ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు, ఈ ఘటన తర్వాత బీజేపీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు చేరుకుని నిరసనలు వ్యక్తం చేసారు.

## మాదిగల గుండె చప్పుడు విజయవంతం చేద్దాం...

- మాక్లూర్ మండలంలో గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి



మాక్లూర్ జనవరి 07(ప్రజాక్షేత్రం): ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు, 1000 గొంతుకలతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని మంగళవారం మాక్లూర్ మండలంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సరికేల పోశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుమ్ముట్టు పద్మ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పంగరి చిరంజీవిఉపాధ్యక్షులు కంఠం రమేష్, మగ్గిడి నర్సయ్య మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి ఊల్లెంగ లక్ష్మణ్ మండల కార్యదర్శి నందిగం సంతోష్ మాదిగ, ఎం ఎస్ పి మండల కమిటీ అధ్యక్షులు గుడ్డోళ్ల భాస్కర్ మాదిగ, ఉపాధ్యక్షులు నిమ్మల రవి, పెండ ఆనంద్, అక్కనపల్లి రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి దేవుని వల్ల కాశిరమ్ కార్యదర్శి అమ్రాద్ ఒడ్డెన్న సలహాదారులు దరగల సాయిలు తేడ్డు శేఖర్, బాబు, ఇందుర్ ఒడ్డేన్న లను ఎన్నుకున్నారు. మద్దికుంట అధ్యక్షునిగా తాంద్ర మల్లేష్, ఉపాధ్యక్షునిగా పల్లె స్వామి, ప్రధాన కార్యదర్శిగా గిరి సాయిలు, యూత్ అధ్యక్షునిగా చిన్నవాలి లింగం, ఉపాధ్యక్షులుగా సురేందర్, ప్రధాన కార్యదర్శిగా నిఖిల్, మహిళా అధ్యక్షురాలుగా గిరి శాంతవ్వ, ఉపాధ్యక్షురాలుగా హెల్దీ భూమవ్వ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జాతీయ నాయకురాలు యమునా, సత్తెక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, మహిళా నాయకురాలు సుధా, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీలో చేరిన బహుజనసేన జిల్లా అధ్యక్షుడు దానయ్య



జోగులాంబ గద్వాల,జనవరి 07(ప్రజాక్షేత్రం):

బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ లో చేరడం జరిగింది.ఈ విషయాన్ని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు జమ్మిచేడు కార్తీక్, హలీమ్ పాషా లు ఒక ప్రకటనలో తెలిపారుదానయ్య గత కొన్ని సంవత్సరాలుగా బహుజనసేన లో పనిచేస్తున్నాడని చెప్పారుదేశం లో,రాష్ట్రంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ ముందుకు సాగుతుందని, అసమానతలకు తావులేని నూతన సమాజ నిర్మాణం కోసం పోరాడుతున్న, ఈ పోరాటాలను చూసి అనేక మంది పార్టీలోచేరుతున్నారని, అందులోభాగంగానే జోగులాంబ గద్వాల జిల్లా లో సీనియర్ బహుజన సేనలో అధ్యక్షునిగా కొనసాగుతున్న దానయ్య సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలో చేరడం జరిగిందని కార్తీక్, హలీమ్ పాషాలు తెలిపారుకార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి, కొండాపురం నరసింహ తిమ్మప్ప దేవన్న బుడ్డన్న గోవిందు రాముడు తిమ్మన్న వీరన్న ఉండవల్లి పరుశురాం తదితరులు పాలుగోన్నారు.

## శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన కవ్వగుడ గ్రామస్తులు



రాజేంద్రనగర్ జనవరి 07(ప్రజాక్షేత్రం):

శంషాబాద్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోహన్ రావుకు మంగళవారం నాడు కావ్వగూడ బిఆర్ఎస్ కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాటి మురళీ, కుక్కల రాజు, రోడ్డ రాజు, మామిల కృష్ణ, కంచే జంగయ్య,రొడ్డ రవి,రోడ్డ రాజు, చింత కుంట సాయి గౌడ్, రోడ్డ క్రాంతి కుమార్, కుమార్రిగూడెం నవీన్, మంగళారం అనురాగ్ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలి

- BJYM మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్



నాంపల్లి జనవరి 07(ప్రజాక్షేత్రం)

బిజెపి రాష్ట్ర కార్యాలయ పై కాంగ్రెస్ యూత్ కార్యకర్తలు పాల్పడిన దాడిపట్ల బిజెపి యువమోర్చ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తూ, ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్గ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు. . కార్యాలయాల పై రాళ్ళు, కోడిగుడ్లు వేయడాలు ప్రజాస్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూరత్వ చర్య అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాంపల్లి సతీష్ హెచ్చరించారు..ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్దంగా ఖండించాల్సిన టు వంటి అవసరం ఉందని ,అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించ వచ్చు,అంతేకానీ రాష్ట్రం లో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు.. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేది ఎప్పుడు



వలిగొండ జనవరి 7 (ప్రజాక్షేత్రం)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల. కల నెరవేరేనా. అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం బోర్డు ఎందుకు ఆలస్యం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలం . 25 వేల పెన్షన్. ఇచ్చిన హామీ నెరవేర్చాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైన ఉద్యమ కారు లకు స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు. త్యాగాలు. ఉద్యమకా రులు లేనిదే రాష్ట్రము రాలేదు అనేది గుర్తుంచుకోవాలని అలాంటి త్యాగాలు చేసిన వారిని నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు ఉద్యమకారులను తక్షణమే గుర్తించి ఇచ్చిన హామీ అమలు చేయాలని తెలిపారు

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/-లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి


- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి
- మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు రాయగడ కిష్టయ్య గారు




చౌటుప్పల్ జనవరి 07(ప్రజాక్షేత్రం)

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అనారు సోమవారం: రోజున చౌటుప్పల్ మండల పార్టీ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఇందిర మైండ్లను గ్రామసభల ధర ఎంపిక చేయాలని ప్రతి లబ్ధిదారునికి వచ్చే విధంగా అమలు చేయాలని రేషన్స్ కార్డ్స్, పింఛన్లు, ఇండ్ల స్థలాలు పంటలకు బోనస్సు భూమాతలో కాస్త కాలం పెట్టి భూ సమస్యలు పరిష్కరించాలని జనవరి 20 తారీకులోపు ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం రూ.15,000/-లు కాదని రూ.12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15,000/-లు అందించాలన్నారు. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ తడక మోహన్ , మండల కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు చింతల సుదర్శన్, కొండ శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, జంగయ్య, మహేష్, దేవేందర్, వసంత,ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీపీ మంచి కంటి జనార్ధన్ సంతాపసభ




నారాయణపురం జనవరి 07(ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు మాజీ ఎంపీపీ మంచి కంటి జనార్ధన్ అకాల మరణం చెందిన కారణంగా మంగళవారం వాయుల్లపల్లి గ్రామంలో సంతాప సభ ఏర్పాటు చేసి మంచి కంటిజనార్ధన్ సంస్థాన్ నారాయణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగి కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని హరిజనుల గిరిజనుల మండల ప్రజల సమస్యలకు ముందుండి పరిష్కరించిన గొప్ప గాంధేయ వాది అని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెప్పారు. గత 60 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసి ఎంతో మంది నాయకులను తయారుచేసి పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వృద్ధాప్యము లో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు తప్పించి నాయకులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు అందించిన రాజకీయవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చింతకాయల జంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ వంగూరు సత్తయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ ఐతరాజు చంద్రయ్య వీరి కుటుంబ సభ్యులు మంచి కంటి భాస్కర్ గుప్తా మంచి కంటి మల్లికార్జున్ గుప్తా మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ వాంకుడు బుజ్జి నాయక్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంథోతు శ్రీనివాసు నాయక్ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ కార్యదర్శి ఏపూరి సతీష్ కార్యదర్శి నోముల మాధవరెడ్డి కార్యదర్శి ముద్దంగుల నరసింహ మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి కొండ్రెడ్డి నరసింహ కత్తుల లక్ష్మయ్య రాచకొండ రమేష్ మాజీ సర్పంచ్ దొంతబోయిన దేవేందర్ టిఆర్ఎస్ నాయకులు శ్రీరాముల నరసింహ బిజెపి నాయకులు ఆతుకూరి రాములు మరియు కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల రవి, పెద్ద గోని స్వామి, వద్య జగ్రామ్, లక్ష్మణ్ నాయక్, బొమ్మరగొని లక్ష్మయ్య, ఆతుకూరి పెంటయ్య, ఎం పాల మల్లేష్ గుండెపంగా యాదయ్య పరసనబోయిన బిక్షం వరికుప్పల సత్తయ్య, తోకల అందాలు దాసోజు యాదగిరి, ఆచారి గణేష్ చారి, కొండ జంగయ్య, వావిళ్ళ శ్రీకాంత్ జక్కర్తి సత్తయ్య రేవనపల్లి గోపాలు ఐతవోని సుభాష్ గౌడ్ బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భోజన సదుపాయము కల్పించనైనది.

## భాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత

- కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్



వనపర్తి జనవరి 07(ప్రజాక్షేత్రం):

పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి తిరుపతయ్య ప్రమాదవశాత్తు వాగులో పడి సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్ ఎమ్మెల్యే మేఘారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గట్టు యాదవ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి వెంటనే స్పందిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. మేఘన్న అభయహస్తం కింద పంపిన ఐదువేలను మంగళవారం గట్టు యాదవ్‌తో పాటు యాదవ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి నగదు అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శేషు యాదవ్ రాములు పర్వతాలు చంద్రయ్య నరేష్ మహేష్ బాలయ్య బాలకృష్ణన్న బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న యువకులు అరెస్ట్






వలిగొండ జనవరి 7 (ప్రజాక్షేత్రం)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా చిట్యాల వైపు నుండి వలిగొండ వైపుకు ఒక హెూండా బైక్ పై ఇద్దరు వ్యక్తులు అను మానాస్పదంగా వస్తుండగా వారిని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద 3760 గ్రాముల గంజాయి
దొరికింది వీరిద్దరూ తుమ్మల గూడెం వలిగొండకు చెందినవారు రామన్నపేటలో సీఐ ఉత్త ర్వుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇద్దరి వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు వలిగొండ మండలం టేకుల సోమ వారం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ తప్పించుకొని పారిపోగా ఏడవ తారీకు జనవరి 2025 మంగళవారం రోజున అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వలిగొండ ఎస్సై వి యుగంధర్ తెలిపారు

## మంచికంటి జనార్ధన్ సేటు గారి సేవలు చిరస్మనీయం


- ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీరాముల రవి



నారాయణపురం జనవరి 07(ప్రజాక్షేత్రం)

వావిల్లపల్లీ గ్రామంలో మాజి ఎంపీపీ, మాజి సర్పంచ్ మంచికంటి జనార్ధన్ సేటు గారి సంతాప సభ, అన్నదానము గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీరాముల రవి పాల్గొనీ కార్య క్రమాన్ని తనవంతుగా భాగస్వాములయ్యారు..మంచికంటీ జనార్ధన్ గుప్త గొప్ప రాజకీయ నేత,మానవత్వం గల సేవకునిగా, గాంధేయవాదిగా, మండలానికి పెద్ద దిక్కుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లారని, ఈరోజు మనం కాంగ్రెస్ సైనికులుగా ఉన్నావంటే ఆయన చలవే అని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజకీయ గురువుగా ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,గ్రామ అఖిలపక్ష నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

### మృతుని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాంపల్లి మాజీ జడ్పీటిసి ఏవి రెడ్డి గారు



నాంపల్లి జనవరి 07(ప్రజాక్షేత్రం)

నాంపల్లి మండలంలోని, టి పి గౌరారం ,గ్రామా నికి చెందిన తన్నీరు నరసింహ మృతి చెందిన విష యం తెలుసుకున్నలి నాంపల్లి మాజీ జెడ్పీటిసి ఏవిరెడ్డి గారులి మృతుని పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వారి వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, గొర్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు గెలవాల్ రెడ్డి, తన్నీరు వెంకటయ్య, తన్నీరు అంజయ్య, ఏమని మల్లయ్య, కాశి ,గారు తదితరులు పాల్గొన్నారు

# మార్చి నెలాఖరుకు మెట్రోల డీపీఆర్లు పూర్తి చేయాలి

- శామీర్ పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి...
- హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం...
- మెట్రో... ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి 07(ప్రజాక్షేత్రం) :

ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్ లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్-మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని... అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు... హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

- శాశ్వత కలెక్టరేట్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- నంద్యాల రూరల్ తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్



నంద్యాల జనవరి 07(ప్రజాక్షేత్రం):

దేశంలోనే నంద్యాల కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, నంద్యాలను అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో నిలబడమే లక్ష్యంగా బృహత్ ప్రణాళికతతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం నంద్యాల రూరల్ తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి ఫరూక్, కలెక్టర్ జి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లతో కలిసి ప్రారంభించారు. రెవిన్యూ పరిపాలన సౌలభ్యం కోసం నంద్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని అర్బన్ మరియు రూరల్ విభాగాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రూరల్ తహసిల్దార్ కార్యాలయంను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. తహసిల్దార్ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాజకీయంగా, విద్యాపరంగా, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సేవా రంగం తదితర రంగాలలో, సామాజిక, ఆర్థిక రంగాలలో నంద్యాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని అన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలను అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. నంద్యాల ప్రాంత అభివృద్ధికి ఎంతోమంది మేధావులు, ప్రముఖులు, అధికార యంత్రాంగం కృషిచేసి ఆదర్శప్రాయులుగా నిలిచారని అన్నారు. జిల్లా కేంద్రంగా నంద్యాల ఏర్పడిన తర్వాత కలెక్టరేట్ కాంప్లెక్స్ ను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆవరణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే శాశ్వత ప్రాధిపదికన కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం, నిధుల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నంద్యాల జిల్లా ప్రజల తరపున మవారి ఆకాంక్ష మేరకు వీలైనంత త్వరగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని మంత్రి ఫరూక్ తెలిపారు. నంద్యాల జిల్లాను అభివృద్ధి పథంలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు జిల్లా కేంద్రం కు చెందిన స్థానిక ప్రజాప్రతినిధిగా, మంత్రిగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం, ఆవశ్యకత, భాగస్వామ్యం ఉండాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యం - కలెక్టర్ జి రాజకుమారి ప్రజలకు ప్రభుత్వ శాఖల ద్వారా సత్వర సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. నంద్యాల రూరల్ తాహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడారు. నంద్యాల మండలంలో 20 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని భూ సంబంధిత దరఖాస్తులు, ఇతర సర్వీసులకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో నంద్యాల రూరల్ మండల ఏర్పాటుకు నిమిత్తం ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా నంద్యాల అర్బన్ తాసిల్దార్ కార్యాలయ భవన ప్రాంగణంలోనే రూరల్ మండల కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. రూరల్ మండల కార్యాలయ పరిధిలో 13 రెవెన్యూ గ్రామాలు వస్తాయన్నారు. మండల పరిధిలోని సచివాలయాలను కూడా అనుసంధానం చేసి అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కార్యాలయ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రూరల్ తహసిల్దార్ పి. సత్య శ్రీనివాసులు, అర్బన్ తహసిల్దార్ ప్రియదర్శిని తోపాటు పలువురు రెవిన్యూ అధికారులు సిబ్బంది, రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిజెపి సీనియర్ నాయకులు అత్తాపురం మహేందర్ రెడ్డి



షాద్ నగర్ జనవరి 07(ప్రజాక్షేత్రం):

హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ సీనియర్ నాయకులు అత్తాపురం మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని, దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఏడాది దిక్కుమాలిన పాలనకే

# ప్రజలు విసుగుచెందారు

- ఇలాంటి చిల్లర దాడులు చేసి ఇంకా దిగజారిపోకండి
- బీజేపీ కార్యాలయం పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



షాద్నగర్, జనవరి 07 (ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ లో బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికే ఏడాది కాలంలో మీరు చేసిన పాలనకు ప్రజలు విసుగుచెందారు ఇప్పటికిప్పుడు ఎలక్షన్స్ పెడితే పట్టుమని పది 10 ఎమ్మెల్యే సీట్లు కూడా గెలవలేని స్థితిలోకి దిగజారి పోయారు ఇంకా ఇలాంటి చిల్లర రాజకీయాలు చిల్లర దాడులు చేసి ఇంకా దిగజారిపోకండి ప్రజల 5 ఏండ్లు అవకాశం ఇచ్చారు దాన్ని సద్వినియోగం చేసుకోండి లేదంటే ప్రజల మిమ్మల్ని క్షమించరు పులి పడుకున్నప్పుడు పిల్లి వొచ్చి గెలిచినట్లుగా ఉంది మీదాడి అదే దాడి బీజేపీ చెయ్యలనుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం భూస్థాపితం అవుతుంది జాగ్రత్త కబర్దార్ దాడి చేసిన దుండగులను వెంటనే గుర్తించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

## పెద్దేముల్ బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



పెద్దేముల్ జనవరి 7(ప్రజాక్షేత్రం):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పెద్దేముల్ బీసీ హాస్టల్ ను మంగళవారం మండల అధికారులు ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, మౌలిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్, ఎంపీడీవో ఇరువురు మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కాగా మార్చిలో పదవ తరగతి పరీక్షలు ఉన్నాయి కాబట్టి, పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా.. ప్రశాంతమైన వాతావరణంలో కూర్చొని పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్ వాడడంతో మాట్లాడుతూ, విద్యార్థులకు పరీక్షలో సమీపిస్తున్నాయి కాబట్టి, ప్రతిరోజు హాస్టల్ ను సందర్శించి.. విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో జర్నప్ప, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, హాస్టల్ వాచ్మెన్ నర్సింలు, కుకింగ్ హెల్పర్ మొగులప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్లలో వ్యవసాయ సహకార సంఘం

## నూతన భవన ప్రారంభోత్సవం

- పిఏసిఎస్ చైర్మన్ దేవర సమంతా వెంకటరెడ్డి
- రైతులు, ప్రజలు, ఏకమై కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం



చేవెళ్ల జనవరి 07(ప్రజాక్షేత్రం):

చేవెళ్ల మండల కేంద్రంలో తన సొంత నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన ప్రారంభోత్సవం బుధవారం రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా జరుగుతుందని చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీం భరత్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ నేతల దాడిని ఖండించిన శంకర్‌పల్లి బిజెపి నాయకులు



శంకర్ పల్లి జనవరి 07(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల దాడిని శంకర్‌పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జి వాసుదేవ్ కన్నా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటాక్ చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తాము తలుచుకుంటే కాంగ్రెస్ ఆఫీస్ ను తగలబెడతామని హెచ్చరించారు. అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. నిరసన తెలిపే పద్ధతి ఇదేనా అని నిల దీశారు. కాంగ్రెస్ దుర్మార్గ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. పోలీసుల సమక్షంలోనే ఆ పార్టీ కార్యకర్తలు దాడిచేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తాము సమాధానం చెబితే ఆ నేతలు రోడ్లపై తిరగలేరన్నారు. కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గాలయ్య, నాయకులు భయానంద్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## పశ్చిమలో సంక్రాంతి సందడి

- పండగకు ముందే కాలు దువ్వుతున్న కోళ్లు

ఏలూరు,జనవరి7ప్రజాక్షేత్రం:

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సంక్రాంతి సందడి నెలకొంది. పండగకు ముందే పందెంరాయుళ్లు కాలుదువ్వుతున్నారు. సంక్రాంతికి ముందే గుటుట్గా పందేలు నిర్వహిస్తున్నారు. హడావుడి లేకుండా..రాత్రి వేళల్లో పందేలు వేస్తున్నారు. కట్టడి చేయాల్సిన పోలీసులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, ఆకివీడు, కామవరపుకోట, కలిదిండి, దెందులూరు, పెదవేగి తదితర మండ లాల నుంచి కోళ్లను భారీగా కొనుగోలు చేశారు. ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి సైతం పెద్ద ఎత్తున కోళ్లు గోదావరి జిల్లాల్లో కూత పెడుతున్నాయి. ఇప్పటికే దాదాపు చిన్నా పెద్ద అన్ని పందేల్లో కలిపి దాదాపు రూ.100 కోట్లు చేతులు మారాయని తెలుస్తోంది. పందేలపై ఆసక్తి ఉండి..ఆర్థికంగా బలంగా ఉన్న వారికి మాత్రమే నిర్వాహకులు సమాచారం ఇస్తున్నారు. బరులు ఏర్పాటు చేస్తున్నట్లు హడావుడి లేకుండా రాత్రి 7 గంటల తర్వాత ట్రాక్టర్లతో చదును చేసి, లైట్లు పెట్టి తెల్లారేలోగా కథ ముగించేస్తున్నారు.

## ఆలూర్ ప్రాథమిక పాఠశాలకు ఏనుగు దయానంద్ రెడ్డి విరాళం

- విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డికి కృతజ్ఞత సభ



**నిజామాబాద్ జనవరి 07(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు సుమారు 75 వేల రూపాయల డ్యూయల్ డిస్కులను విరాళంగా ఇచ్చిన విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డికి ప్రధానోపాధ్యాయులు కే.మురళి అధ్యక్షతన, గ్రామాభివృద్ధి కమిటీ మరియు గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు.ఎంఈఓ నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దయానంద రెడ్డి సుమారు 22 కోట్ల రూపాయల తో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, సైన్స్ లేబులు డ్యూయల్ డిస్కులు వంటి వాటిని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. తమ గ్రామ పాఠశాలకు ఇంతటి సహాయం అందించిన వారికి దాతృత్వాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.తన సొంత గ్రామమైన ఆలూర్ కి డ్యూయల్ డిస్కులు ఇప్పించడంలో కృషి చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పూర్ శ్రీనివాస్ మరియు ఫిజికల్ డైరెక్టర్ జైడి రాజ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి, నాయకులు ఆలూర్ మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్,కుమ్మరి మల్లేష్,దుమ్మాజీ శ్రీనివాస్,మూలాకిడి శ్రీనివాస్,ముక్కెర విజయ్, డా.అరుణ్. నవనీత్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,వీడిసి సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ



**హైదరాబాద్, జనవరి 07(ప్రజాక్షేత్రం):**

బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. నాంపల్లిలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య మంగళవారం ఘర్షణ జరిగింది. ప్రియాంకగాంధీపై ఢిల్లీ బీజేపీ నేత చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల యూత్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీజేపీ కార్యాలయం ముట్టడికి రావడంతో బీజేపీ శ్రేణులు ఎదురుదాడి చేశారు. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ కార్యాలయంపై రాళ్లు విసరడంతో ఒక బీజేపీ కార్యకర్త తలకు గాయమయింది. ఈ ఘటనతో బీజేపీ కార్యకర్తలు మరింత ఆగ్రహంతో ఊగిపోతు కర్రలతో వెంబడించారు. ప్రియాంక గాంధీ వాద్రాపై ఢిల్లీ బీజేపీ నేత రమేశ్ బిధూరి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. త్వరలో జరుగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రమేశ్ బిధూరి బీజేపీ తరుపున కల్కాజీ సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఢిల్లీ జరిగిన ఓ బహిరంగ సభలో పాల్గొన్న రమేశ్ బిదూరి వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లాగా చేస్తానంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ బిహార్ రోడ్లను హేమమాలిని చెంపల్లా నున్నగా చేస్తానని చెప్పి చేయలేకపోయారని రమేష్ బిధూరి విమర్శించారు. కానీ తాను అలా కాదని, తనను గెలిపిస్తే కల్కాజీ నియోజకవర్గంలోని రోడ్లను ప్రియాంక గాంధీని ఉద్దేశించి ఆమె బుగ్గల్లా నున్నగా మారుస్తానంటూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో రమేశ్ బిధూరి వ్యాఖ్యలపై ఘటుగా స్పందించిన కాంగ్రెస్ తమ నాయకురాలికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేసింది. బిధూరి వ్యాఖ్యాలు ఆర్ఎస్ఎస్ విలువలను ప్రతిబింబిస్తున్నాయని విమర్శించారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ప్రత్యేక పూజలు



**శంకర్ పల్లి జనవరి 07(ప్రజాక్షేత్రం):**



శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాల యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మొదటి మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధన చారి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ మాజీ స్పీకర్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిమగల 11వ శతాబ్దపు మరకత శివలింగాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో మళ్ళీ శివాలయానికి వస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..

- పార్టీల మధ్య త్రిముఖ పోరు

**న్యూఢిల్లీ, జనవరి 07(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. దేశ రాజధానిలో ఫిబ్రవరి 5న ఒకే విడుతలో పోలింగ్ నిర్వహించి, 8వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. 70 మంది శాసనసభ్యుల పదవీకాలం ఫిబ్రవరి 23తో ముగుస్తుంది. దేశ రాజధానిలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఆప్, ప్రతిపక్ష పార్టీ బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోరు జరగనుంది. ఆమ్ ఆదామీ పార్టీ (ఆప్) వరుసగా మూడోసారి ఎన్నికల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికలలో మొత్తం 70 సీట్లలో 62 సీట్లును ఆప్ గెలుపొందగా, మిగిలిన వాటిని బీజేపీ గెలుపొందింది. ఢిల్లీ మద్యం అవినీతి కేసుల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా పలువురు నేతలు అరెస్టవడంతో ఒక్కసారిగా కుదేలైన ఆప్ పార్టీ పలు వాగ్దానాలతో ఢిల్లీ వాసులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై బిజెపి అవినీతి ఆరోపణలను చేస్తోంది. ఆప్ బేస్‌లోకి ప్రవేశించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తోంది. 1998 నుంచి ఢిల్లీలో బీజేపీ అధికారంలో లేకపోవడంతో ఇప్పుడు ఆ కరువును దూరం చేయాలని బీజేపీ చూస్తోంది.దేశ రాజధానిలో పుంజుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని ఓటర్లు తిరస్కరించినప్పటికి వచ్చే ఎన్నికల్లో తన ఉనికిని చాటుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అర్హులైన వారికి రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తామని వాగ్దానం చేస్తూ ప్యారీ దీదీ యోజనను ప్రకటించి మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుంది. ఢిల్లీ అసెంబ్లీలో మ్యాజిక్ నంబర్ 36. ఢిల్లీలో సవరించిన కొత్త ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. తాజా లెక్కల ప్రకారం గత రెండు నెలలుగా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. అక్టోబర్ 2024లో మొత్తం ఓటర్ల సంఖ్య 1,53,57,529. అయితే, సారాంశ సవరణ తర్వాత, ఈ సంఖ్య 1,55,24,858కి పెరిగింది, డిసెంబర్ 2024 నాటికి 1,67,329 కొత్త ఓటర్లు చేరారు. ఢిల్లీ



అసెంబ్లీ ఎన్నికలకు జనవరి 10న నోటీఫికేషన్ విడుదల చేస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. నామినేషన్ల సమర్పణకు జనవరి 17ను చివరి తేదీగా ప్రకటించి, 18న నామినేషన్లను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. 20న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 5న పోలీంగ్, 08న ఓట్ల లెక్కింపు ఉంటుందని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించింది. ఢిల్లీలో సవరించిన కొత్త ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. తాజా లెక్కల ప్రకారం 1,55,24,858 మంది ఓటర్లు ఉన్నారు. ఢిల్లీ ఎన్నికలకు 13,033 పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సీఈసీ తెలిపారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

**విశాఖపట్టణం,జనవరి 7ప్రజాక్షేత్రం:**

విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ





ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు.మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టలను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు

- కొందుర్గు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించిన బీఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయంతో జెర్సీల అందజేత

**షాద్ నగర్, జనవరి 07 (ప్రజాక్షేత్రం):**




గ్రామీణ క్రీడాకారులకే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ యువనాయ కుడు రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో కొందుర్గు ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రీడాకారుల జెర్సీలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలకు ప్రాధాన్యత పెరుగుతుందని, నేటి తరం యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని కోరారు. క్రీడల పోటీలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందిస్తా యని అభిప్రాయపడ్డారు. గత కొన్నాళ్లుగా ప్రతి యేటా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ ఎంపీటీసీ గోపాల్ పీఎ సీఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్ బీఆర్ఎస్ యూత్ వింగ్ కంది రాఘవేందర్ గౌడ్, చీపిరి సాయి యాదవ్, గుడ్డు యాదవ్, కాట్న ఆంజనేయులు, దుమ్మని నవీన్, సాయి, సచిన్, ఆర్గనైజింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్ముూలా కార్ కేసులో ఎపిలో లింకులు

**అమరావతి,జనవరి 7ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యు మెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏస్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు. మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.

## అక్కడ రేవంత్ రెడ్డి, ఇక్కడ ప్రేమ్ సాగర్ రావు గుండాయిజం చేస్తున్నారు

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**మంచిర్యాల జనవరి 07(ప్రజాక్షేత్రం)**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు గుండా యిజం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం లోని గుడిపేట, వేంపల్లి గ్రామ సరిహద్దులో సుమారు 276 ఎకరాలలో ఏర్పాటు చేయబో యే ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజల భూములను ఎలాంటి నోటిఫికేషన్లు, జీవోలు లేకుండా గుంజుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాలలో మీడియాపై బహిరంగంగా స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బెదిరింపులకు పాల్పడు తున్నాడు. కాంగ్రెస్ నాయకుల భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని సవాల్ విసిరారు. పేద దళిత వర్గాలకు చెందిన రైతుల భూముల్లో ఎలా ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తారని ప్రశ్నించారు. రేవంత్ పాలనలో ఎస్సీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో దళితుల భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, బాధితుల వెంట కేసీఆర్, కేటీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, స్థానిక నేతలు ఉన్నారు

## ఫ్రీ లాంచింగ్ పేరుతో క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ భారీ మోసం



ఉప్పల్ జనవరి 07(ప్రజాక్షేత్రం):

ఫ్రీ లాంచింగ్ పేరుతో క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ సుమారు 180 మంది కస్టమర్ల నుంచి సుమారు రూ.70 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతగా 140 మంది కస్టమర్ల నుంచి రూ.38 లక్షల చొప్పున రూ.54 కోట్లు తీసుకొని ఒక్కరికీ 40 గజాలు రిజిస్ట్రేషన్ చేశారు.కానీ మళ్ళీ అదే స్థలాన్ని మిగతా 40 మందికి చేస్తానని కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈఓ శ్రీకాంత్ ఉప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు రావడంతో విషయం తెలుసుకొని మొత్తం బాధితులు ఉప్పల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్దకు వచ్చి ప్లకార్డ్స్ తో నిరసన తెలిపారు. దీంతో సీఈఓ శ్రీకాంత్ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని హేమ నగర్ లో రెండున్నర ఎకరాల స్థలాన్ని 2020 లో కొనుగోలు చేస్తున్నానని చెప్పి క్రితిక ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈఓ శ్రీకాంత్ 54 కోట్ల వరకు డబ్బులు వసూలు చేశాడు.కానీ శ్రీకాంత్ 2 ఎకరాల స్థలం మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ స్థలాన్ని 140 మందికి రిజిస్ట్రేషన్ చేయించాడు.కానీ ఇంకా 40 మందికి ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయలేదు.

### బాధితుల వివరణ..

మేము 2020,2021,2022,2023 ఇలా ప్రతీ సంవత్సరం ఒక్కో కస్టమర్ ను నమ్మించి డబ్బులు వసూలు చేశాడు.నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్నా మాకు ఎలాంటి పొజిషన్ ఇవ్వడం లేదు. అపార్ట్మెంట్ కట్టి ఇవ్వడం లేదు.మాకు చేసిన స్థలాన్ని మళ్ళీ మిగతా 40 మందికి చేస్తారేమో మాలో మాకు గొడవ పెడుతూ శ్రీకాంత్ కాలయాపన చేస్తున్నాడు.దీనిపై పోలీసులను ఆశ్రయిస్తే సివిల్ మ్యాటర్ అంటూ దాటవేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం చొరవ చూపి మా డబ్బులు మాకు,లేదా మా అపార్ట్మెంట్ మాకు ఇప్పించగలరని కోరుతున్నారు.

## సంక్రాంతి రద్దీకి అనుగుణంగా

# అదనపు బస్సులు



అమరావతి,ప్రజాక్షేత్రం:

సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట

- బెయిల్ పిటిషన్ విచారణ 20కి వాయిదా




అమరావతి,ప్రజాక్షేత్రం:

ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయి ల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మా సనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదే శాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయ సుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వా యిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చిం ది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొంద రపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# తెలుగు మహాసభలు పెట్టిందెవరు?

- సిఎం పేరు తెలియని వారు యాంకరింగ్ చేస్తారా
- మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వేడుక లో చోటుచేసుకున్న చిన్నపాటి తప్పిదం ఇప్పుడు రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యాంకర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును తప్పుగా కిరణ్ కుమార్ రెడ్డి అని పలికారు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా వైరల్ అయ్యింది. తెలుగు మహాసభల్లో పేరు మర్చిపోయిన యాంకర్ మీద భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పేరు చెప్పకపోవడం వెనుక ఏదో కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎవడయ్యా ఆ తెలుగు మహాసభలు పెట్టింది. తెలుగు మహాసభలు పెట్టిన వాడికి బుద్ధి లేదా? ముఖ్యమంత్రే తెలవని వాళ్లు యాంకర్ అవుతారా? యాంకరింగ్ చేసే వ్యక్తికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎవరో కూడా తెలియదా..అసలు ఆ యాంకర్‌కు తెలుగు వచ్చా' అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏదైనా పెద్ద కార్యక్రమం నిర్వహించే ముందు నిర్వాహకులు అన్ని చూసుకోని నిర్వాహించాలి కానీ ఇలాంటి తప్పిదాలు ఎలా చేస్తారని నిలదీశారు. ఇలాంటి పొరపాటు ఎలా చేస్తారని మండిపడ్డారు. తాను ఏదైనా కార్యక్రమంలో పాల్గొనే ముందు అన్ని సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించుకుంటానని.. ముఖ్యమైన విషయాలు మర్చిపోకుండా పేపర్ మీద రాసు కుంటానని స్పష్టం చేశారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి సీఎం పేరు ఎలా మర్చిపోతారని ప్రశ్నించారు. దీని వెనుక ఏదో కుట్ర జరుగుతోందని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ సభలకు మెదటి రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా వచ్చారు. చివరి రోజున ఈ సభల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న విషయం తెలిసిందే.

# రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై అక్రమంగా కేసు



- రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు : కిశోర్‌గౌడ్

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

కేవలం రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు పెడుతున్నదని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిశోర్ గౌడ్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడంతో వారి ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కిశోర్ గౌడ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకూ కేటీఆర్ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరిం చుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేపట్టారు.

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:



ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా,ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందన్నారు.

ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరిం చుకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు పై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచన లు చేస్తున్నారని తెలిపారు.

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి




- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.